క్లుప్తంగా

యజ్ఞంలా సభ్యత్వ నమోదు చేపట్టాలి

● ఎంపీ డీకే అరుణ

చిన్నచింతకుంట: బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని యజ్ఞంలా చేపట్టాలని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ కార్యకర్తలకు సూచించారు. బుధవారం చిన్నచింతకుంట మండల కేంద్రంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆమె హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, దేవరకద్ర అసెంబ్లీ ఇన్‌చార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి, మండల అధ్యక్షుడు దశరథ్, నారాయణరెడ్డి, పల్లమరి వెంకటేష్, డాక్టర్ రాము, డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి ఉన్నారు.

గ్రామాల్లో సమస్యలు రాకుండా చూసుకోవాలి

● జెడ్పీ సీఈఓ వెంకట్‌రెడ్డి

జడ్చర్ల టౌన్: గ్రామాల్లో ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని జెడ్పీ సీఈఓ, మండల ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి సూచించారు. బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో తాగునీటి సరఫరాపై ఆరా తీశారు. పండుగ వేళ తాగునీటి సమస్య లేకుండా చూసుకోవాలని, పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగించాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ విజయ్‌కుమార్, ఎంపీఓ సరోజ, ఏపీఓ విజయభాస్కర్ రెడ్డిలు పాల్గొన్నారు.

పేదలకు సాయం చేస్తేనే సంతృప్తి



అడ్డాకుల: సంపాదించిన దాంట్లో కొంత పేదలకు సాయం చేస్తే మనిషికి సంతృప్తి లభిస్తుందని ప్రముఖ కాంట్రాక్టర్ గవిని చెన్నారెడ్డి అన్నారు. మండలంలోని రాచాలలో దసరా పండుగను పురస్కరించుకుని బుధవారం చెన్నకేశవస్వామి ఆలయంలో పేద మహిళలు, వృద్ధులకు చీరలు, పంచెలు పంపిణీ చేశారు. 300 మంది మహిళలకు చీరలు, 25 మంది వృద్ధులకు పంచెలు అందజేశారు. కార్యక్రమంలో రవీందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

పంటల నమోదు పక్కాగా నిర్వహించాలి



రాజాపూర్: గ్రామాల్లో రైతులు సాగు చేసుకున్న పత్తి, మొక్కజొన్న, వరి పంటల నమోదు పక్కాగా నిర్వహించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రదీప్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కల్లేపల్లి, రాయపల్లి, రాఘవాపూర్ గ్రామాల్లో ఏఈఓలు నిర్వహిస్తున్న పంటల నమోదు కార్యక్రమాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఏఈఓలు శ్రీనివాస్, రమేష్‌రెడ్డి, మహేశ్వర్, దీపికాగౌడ్ పాల్గొన్నారు.

గండేడ్‌లో కాన్షీరాం వర్ధంతి

గండేడ్: బహుజన పార్టీ వ్యవస్థాపకుడు కాన్షీరాం వర్ధంతిని గండేడ్‌లో నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పులమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు బోరు కృష్ణయ్య మాట్లాడారు.

నవాబుపేట: బహుజనుల అభిమాన నేత బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరాం వర్ధంతిని మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత్ శక్తి పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అంబేడ్కర్ చౌరస్తాలో కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

'కాలనీ అభివృద్ధికి పాటుపడదాం'

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: దివిటిపల్లిలోని డబుల్ బెడ్రూం ఇళ్ల కాలనీ అభివృద్ధికి అందరూ పాటుపడాలని ఐక్యవేదిక గౌరవ సలహాదారు నల్లవెల్లి కురుమూర్తి, అధ్యక్ష, కార్యదర్శులు సురేందర్‌రెడ్డి, కడియాల మోహన్ తెలిపారు. బుధవారం ఈ కాలనీలో అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో రాఘవేందర్‌గౌడ్, ఉపాధ్యక్షులు హాజీ, వంటల వెంకటేష్, రాజకుమార్, సహాయ కార్యదర్శులు అడ్డమీది గోపాల్, కె.బాలచందర్, సభ్యులు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

గండేడ్: మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని వెన్నాచేడ్‌లో బుధవారం గ్యాస్ సబ్సిడీ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి పుల్లారెడ్డి, మహమ్మదాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఎం నారాయణ, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.




మహబూబ్‌నగర్‌లో సరస్వతీదేవి రూపంలో..



అమిస్తాపూర్‌లో..



లక్ష్మీపల్లి గ్రామంలో..



దేవరకద్రలో..



బాదేపల్లి పట్టణంలో..

వైభవంగా శరన్నవరాత్రి వేడుకలు

● ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
● హన్వాడలో భక్తులకు అన్నదానం



లక్ష్మీనగర్ కాలనీలోని షిరిడీసాయిబాబా ఆలయంలో చిన్నారులతో అక్షరాభ్యాసం, పూజలు చేయిస్తున్న పూజారులు

సాక్షి, నెట్‌వర్క్: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు జిల్లా కేంద్రంలో, పట్టణాల్లో, గ్రామాల్లో ఘనంగా నిర్వహిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని మోనప్పగుట్ట, రవీంద్రనగర్, న్యూప్రేమ్‌నగర్, లక్ష్మీనగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. లక్ష్మీనగర్ కాలనీ షిరిడీ సాయిబాబా ఆలయ ప్రాంగణంలో సరస్వతీదేవిగా అలంకరించారు.

బ్రాహ్మణవాడి, కొత్తగంజిలో అమ్మవారికి కుంకుమార్చన, మహామంగళహారతి, పల్లకీసేవ నిర్వహించారు.

■ భూత్పూర్, అమిస్తాపూర్, రావులపల్లిలో దుర్గాదేవిని సరస్వతీదేవిగా పూజించారు. చిన్నారులకు పూజారి రవిశంకర్ అక్షరాభ్యాసం చేయించారు.

■ దేవరకద్ర వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో సరస్వతీదేవిగా అలంకరించారు. లక్ష్మీపల్లి, నాగారం, చిన్నరాజమూర్, వెంకటాయపల్లి, గద్దెగూడెం, కౌకుంట్లలో దుర్గామాతకు ఘనంగా పూజలు చేశారు.

■ అడ్డాకుల, మూసాపేట అమ్మవారిని నిత్యం వివిధ రూపాల్లో అలంకరిస్తూ పూజలు చేస్తున్నారు.

■ జడ్చర్ల మున్సిపాలిటీ, మండలంలో అమ్మవారి మండపాల వద్ద పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. పుస్తకాలు, పలకలు, పెన్నులు పంపిణీ చేశారు.

■ హన్వాడలో ఆంజనేయ స్వామి ఆలయం వద్ద అన్నదానం ఏర్పాటు చేశారు. మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హాజరై పూజలు చేశారు.



బాదేపల్లి పద్మావతి కాలనీలో పూజలందుకుంటున్న అమ్మవారు

దసరా పండుగను ఘనంగా నిర్వహించుకోవాలి

● ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



ఆశా కార్యకర్తలకు చిరుకానుకలు అందజేస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

స్టేషన్ మహబూబ్‌నగర్: దసరా పండుగను అందరూ ఘనంగా చేసుకోవాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆశా కార్యకర్తలకు ఎమ్మెల్యే చిరుకానుకలు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు వృత్తిపట్ల అంకితభావం ఎక్కువ అని, వారు నిర్వర్తిస్తున్న విధులు గొప్పవన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్, డీసీసీ కార్యదర్శి టంకర కృష్ణయ్య యాదవ్, కౌన్సిలర్ మోతీలాల్, లతశ్రీ లక్ష్మణ్‌నాయక్, నాయకులు పాల్గొన్నారు.

పోలీస్ కేసులు మాఫీ చేయండి..

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2011లో నిర్వహించిన సకల జనుల సమ్మెలో ఆర్టీసీ బస్సులను అడ్డుకున్నారని ఉద్యమకారులపై పెట్టిన కేసులను మాఫీ చేయాలని ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల ఫోరం అధ్యక్షులు రాజసింహుడు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్‌లకు వినతిపత్రం అందజేశారు. వినతి అందజేసిన వారిలో ఆర్.నారాయణ, భగవంతు, డేవిడ్, రియాజుద్దీన్, బాల్‌రాజు, నర్సింహులు ఉన్నారు.

మహాలింగేశ్వరస్వామి ఆలయంలో యజ్ఞం



ఆలయ ప్రాంగణంలో యజ్ఞం నిర్వహిస్తున్న భక్తులు

జడ్చర్ల టౌన్: బాదేపల్లి పెద్దగుట్ట మెట్లమార్గం వద్ద మహాలింగేశ్వరస్వామి దేవాలయంలో బుధవారం ఆర్యసమాజ భక్తబృందం ఆధ్వర్యంలో లక్ష్మీసూక్త సహిత రుద్ర గాయత్రి యజ్ఞం నిర్వహించారు. కొద్దిరోజుల క్రితం ఆలయం తలుపులను కొందరు దుండగులు విరగ్గొట్టి బయట పడేసి వెళ్లారు. ఈ విషయం పాతబజార్‌కు చెందిన నాగరాజు రాష్ట్ర సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ బి.శివకుమార్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన ఆలయం తలుపులు చేయించి బుధవారం రోజున ఆలయ ప్రాంగణంలో లక్ష్మీసూక్త సహిత రుద్రగాయత్రి యజ్ఞం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్య సమాజ భక్తబృందం బొడ్ల విజయ్‌కుమార్, మిరియాల వేణుగోపాల్, నర్సింహులు, ఉమ్మెంతల మహేశ్వర్, సంజీవ్‌గురూజి, నారాయణ, భక్తులు పాల్గొన్నారు.

బాలగోపాల్ పేదల పెన్నిధి



బాలగోపాల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): హక్కుల నేత బాలగోపాల్ ఆశయాలను కొనసాగిస్తామని పండుగ సాయన్న సామాజిక సేవా సంస్థ అధ్యక్షుడు కృష్ణా ముదిరాజ్ అన్నారు. మానవ హక్కుల వేదిక వ్యవస్థాపకులు డాక్టర్ బాలగోపాల్ 15వ వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక తెలంగాణ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ బహుజన సమితి అధ్యక్షులు ఆలూరి చెన్నయ్య, రజక రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు శివన్న, పాలమూరు లేబర్ సంఘం అధ్యక్షులు గడ్డమీది గోపాల్, బండారి చెన్నయ్య పాల్గొన్నారు.

నల్ల జెండాలతో ఎమ్మార్పీఎస్ నిరసన



అంబేడ్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మహబూబ్‌నగర్ రూరల్: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అన్ని రాష్ట్రాల కంటే ముందే అమలు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రకటించి, అమలు చేయడంలో తాత్సారం చేస్తూ మాదిగలను మోసం చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు టైగర్ రాజు, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కమలాకర్ అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమల్లోకి వచ్చేంత వరకు ఉద్యోగ నియామకాలు చేపట్టరాదంటూ బుధవారం స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అంతకుముందు ఆర్అండ్‌బీ అతిథి గృహం నుంచి అంబేడ్కర్ చౌరస్తాకు నల్ల జెండాలతో ర్యాలీగా వెళ్లి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీఎం రేవంత్‌రెడ్డి తక్షణమే ఎస్సీ వర్గీకరణను అమల్లోకి తీసుకురావాలని, అప్పటి దాకా ఉద్యోగ నియామకాలు నిలిపేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరేట్‌లో ఏఓ శంకర్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా బంగారు మైసమ్మ బోనాలు



కొల్లూర్‌లో గ్రామ దేవతలకు శకటోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

నవాబుపేట: మండలంలోని కొల్లూర్ గ్రామంలో బోనాల ఉత్సవాలు ప్రారంభించారు. ప్రతి ఏటా దసరాకు గ్రామ దేవతలకు మూడు రోజుల పాటు నిర్వహించే బోనాల ఉత్సవాలు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బోనాలు, శకటోత్సవం నిర్వహించారు. కొల్లూర్‌తో పాటు గిరిజన తండాలు పెద్ద ఎత్తున బోనాలు, శకటోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్‌లు రఘు, రాజు, మాజీ ఎంపీటీసీ తులసీరాం నాయక్, నర్సింహచారి, ఖాజా, వాసు, రఘు, సేవ్యానాయక్, లింగం, లింగ్యానాయక్, గోపాల్‌గౌడ్, కృష్ణయ్యగౌడ్, రమేష్ పాల్గొన్నారు.

క్రీడలతో ఎంతో మేలు

మహమ్మదాబాద్: యువతకు చదువుతో బాటు క్రీడలు ఎంతో ముఖ్యమని గాధిర్యాల్ మాజీ సర్పంచ్ వెంకట్రాంరెడ్డి తెలిపారు. బుధవారం గాధిర్యాల్‌లో నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి హాజీ, యువకులు లక్ష్మీకాంత్‌రెడ్డి, నారాయణ, హన్మంతుగౌడ్, అనంతయ్య, వెంకటయ్య, చెంద్రయ్య, మహబూబ్‌అలీ, చిన్నయ్య, రాములు పాల్గొన్నారు.

మాచారంలో క్రికెట్ టోర్నీ

జడ్చర్ల టౌన్: మండలంలోని మాచారంలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి స్వర్గీయ డా.శ్వేత స్మారకార్థం నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నీని జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ కోడ్గల్ యాదయ్య ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు.

నిర్లక్ష్యంపై ఉన్నతాధికారులకు నివేదిక

జడ్చర్ల టౌన్: పోస్టల్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా నిరుద్యోగ యువకుడు నాగరాజుకు శాపంగా మారిన సంఘటనలో బాదేపల్లి అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్ రవికుమార్ విచారించి నివేదికను బుధవారం ఉన్నతాధికారులకు పంపించారు. స్పీడ్‌పోస్టులో వచ్చిన లేఖ అభ్యర్థికి ఎందుకు ఆలస్యంగా చేరిందనే వివరాలతో పాటు నిర్లక్ష్యానికి కారణం ఎవరు? అనే అంశాలపై ఆయన క్షుణ్ణంగా విచారించి వనపర్తి పోస్టల్ సూపరింటెండెంట్, పోస్ట్‌మాస్టర్ జనరల్‌కు నివేదికను పంపించారు.

పాలస్తీనాపై దాడికి నిరసన



మహబూబ్‌నగర్ న్యూటౌన్: అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య అమెరికా స్వలాభం కోసం యుద్ధాలు ప్రోత్సహిస్తోందని, పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడారు. కార్యక్రమంలో రాజ్‌కుమార్, సయ్యద్‌గౌస్, భానుప్రసాద్, ఉస్మాన్, అబ్దుల్లా పాల్గొన్నారు.

ప్రిన్సిపల్ సెక్రటరీని కలిసిన పీయూ సిబ్బంది

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశంను పీయూ నాన్ టీచింగ్ సంఘం నాయకులు జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్యతో కలిసి హైదరాబాద్‌లో కలిశారు. పీయూ సిబ్బందికి వెంటనే జీఓ నెంబర్ 60ని అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ సెక్రటరీని కోరారు. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ జీఓను అమలు చేసేందు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో నాన్‌టీచింగ్ సంఘం అధ్యక్షుడు రామ్మోహన్, నాయకులు వెంకటేష్ పాల్గొన్నారు.

పవర్ బోరు డ్రిల్లింగ్



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: పట్టణంలోని మూడో వార్డు ఎస్టీ తండాలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్ ఎ.ఆనంద్‌కుమార్‌గౌడ్ కొత్త పవర్ బోరును డ్రిల్ చేయించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రామాంజనేయులు, స్థానికులు చంద్యానాయక్, మురళీగౌడ్, వెంకటేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పూలను పూజించే పండుగ బతుకమ్మ

● కలెక్టర్ విజయేందిర



మహబూబ్‌నగర్‌లో బతుకమ్మ వేడుకల్లో కలెక్టర్ విజయేందిర, విద్యుత్‌శాఖ ఉద్యోగులు

సాక్షి, నెట్‌వర్క్: ప్రపంచంలోనే పూలను పూజించే పండుగ బతుకమ్మ అని, తెలంగాణలోనే ఈ పండుగ జరుగుతుందని కలెక్టర్ విజయేందిర అన్నారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక విద్యుత్‌భవన్‌లో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. . జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్, డిపోలో వేపకాయల వేడుకలు నిర్వహించారు. ఆర్టీసీ రీజినల్ మేనేజర్ శ్రీదేవి, డిపో మేనేజర్ సుజాత పాల్గొన్నారు.

■ జడ్చర్ల పట్టణం కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు. సంబరాల్లో జూనియర్ సివిల్‌జడ్జి లక్ష్మి పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు.

■ దేవరకద్ర పోచమ్మ దేవాలయం వద్ద బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. లక్ష్మీపల్లిలో బతుకమ్మలతో ఊరేగింపు నిర్వహించారు.

■ మూసాపేటలో ఎమ్మెల్యే జీఎంఆర్ సతీమణి కవిత వేడుకల్లో పాల్గొన్నారు.

■ మహమ్మదాబాద్‌లో అంగన్‌వాడీలు, డ్వాక్రా మహిళలు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.



ఆర్టీసీ బస్టాండ్‌లో బతుకమ్మ సంబరాలు



జడ్చర్లలో బతుకమ్మతో న్యాయమూర్తి లక్ష్మి



మహబూబ్‌నగర్‌లో..



మూసాపేటలో బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే జీఎంఆర్ సతీమణి కవిత



లక్ష్మీపల్లిలో..

ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలి

● మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆకాంక్షించారు. అమ్మ యువజన సంఘం ఆధ్వర్యంలో క్రిస్టియన్ కాలనీలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపంలో బుధవారం మాజీ మంత్రి పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో దేవీ నవరాత్రి ఉత్సవాలు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కోఆప్షన్ మాజీ సభ్యుడు ప్రభాకర్, అమ్మ యువజన సంఘం నాయకులు మురళి, తదితరులు పాల్గొన్నారు.

చర్మకారులకు మార్కెట్ కల్పించాలి



సదస్సులో మాట్లాడుతున్న కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుర్మయ్య

మహబూబ్‌నగర్ రూరల్: బహుళ జాతి కంపెనీల వల్ల రకరకాల చెప్పులు మార్కెట్లోకి రావడంతో చర్మకారులు తయారు చేసిన చెప్పులకు గిరాకీ లేకుండా పోయి, ఆ వృత్తే కనుమరుగయ్యే పరిస్థితి ఉందని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.కుర్మయ్య అన్నారు. కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చర్మకారుల సంఘం జిల్లా సదస్సు స్థానిక సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్మకారులు కుట్టే చెప్పులకు మార్కెట్ సౌకర్యం ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం రాష్ట్ర నాయకుడు ఏ.రాములు మాట్లాడారు. జిల్లాపరిషత్ కార్యాలయం నుంచి 16 శాతం నిధులు, గత 3–4 ఏళ్లుగా ఎస్సీ కార్పొరేషన్ చెల్లించాల్సిన రూ.52 లక్షలు బకాయి ఉందన్నారు. ఆ నిధులను చెల్లించి ఇయర్ మార్క్ ఫండ్ కింద చర్మకారులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు రుణం అందించాలన్నారు. కార్యక్రమంలో వెంకట్రాములు, నగేష్, మనోహర్, పెంటయ్య, మహేందర్, మనోహర్, రామచంద్రయ్య, రాములు, మన్యంకొండ, రమేష్, బాలరాజు పాల్గొన్నారు.

బ్లీచింగ్ పౌడర్ కొనుగోళ్లలో అవినీతి



జడ్చర్ల: గ్రామ పంచాయతీలకు సరఫరా చేసిన బ్లీచింగ్ పౌడర్ కొనుగోళ్లలో భారీ అవినీతి చోటు చేసుకుందని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే మాట్లాడారు.

అట్టహాసంగా ప్రమాణస్వీకారోత్సవం..

బాదేపల్లి నూతన పాలకమండలి ప్రమాణస్వీకారోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. భారీ ర్యాలీగా సభాస్థలికి చేరుకున్న అనంతరం డీఎం బాలమణి మార్కెట్ యార్డు చైర్‌పర్సన్‌గా తంగెళ్ల జ్యోతి, వైస్ చైర్మన్‌గా రాజేందర్‌గౌడ్, 12 మంది డైరెక్టర్లతో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో మైనార్టీ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్, మహబూబ్‌నగర్ మార్కెట్ చైర్‌పర్సన్ అనిత పాల్గొన్నారు.

అద్దె చార్జీలను పెంచాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): ప్రభుత్వ శాఖల్లో నడిచే అద్దె వాహనాలకు నెలకు ఇచ్చే రూ.34 వేల నుంచి రూ.50 వేలకు పెంచాలని ఫోర్ వీలర్స్ డ్రైవర్స్ హైర్ వెహికిల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ కోరారు. ఈ మేరకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో నెలల తరబడి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని కోరారు.

పెండింగ్ డీఏలను ప్రకటించాలి

దేవరకద్ర: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు దసరా కానుకగా పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను ప్రకటించాలని పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అశ్విని చంద్రశేఖర్, మండల కమిటీ అధ్యక్షులు గడ్డం అంజయ్య ఒక ప్రకటనలో కోరారు. దేవరకద్ర మండలంలో పనిచేసే ఐదు మంది ఉపాధ్యాయులకు రాష్ట్ర కమిటీలో స్థానం కల్పించినట్లు వారు తెలిపారు. .

వెల్‌నెస్ కేంద్రాన్ని మార్చాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): ప్రస్తుతం పాత డీఎంహెచ్ఓ కార్యాలయంలో కొనసాగుతున్న వెల్‌నెస్ కేంద్రాన్ని పాత డీఈఓ కార్యాలయంలోకి మార్చాలని పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సాయిలుగౌడ్ కోరారు. ఈ మేరకు బుధవారం సంక్షేమ శాఖ అధికారి జరీనాబేగానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న సెంటర్ మొదటి అంతస్తులో ఉండడంతో సీనియర్ సిటిజన్లు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. బస్టాండ్‌కు దగ్గరలో ఉన్న పాత డీఈఓ కార్యాలయం అందరికి సౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ విషయంపై కలెక్టర్‌ను కూడా కలిసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.